ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 26, నవంబరు, 2014

గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశం మెదక్ జిల్లాలోని ఎర్రవెల్లి గ్రామంలో ఈ నెల 30న నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై చర్చిస్తారు. విద్యుత్, వైద్యం, రోడ్లు, మంచినీరు తదితర మౌలిక వసతులపై సమీక్షిస్తారు. దీర్ఘ కాలిక అభివృద్ధి కార్యక్రమాల కోసం తయారు చేసిన ప్రతిపాదనలపై కూడా చర్చిస్తారు. అన్ని శాఖల అధికారులతో పాటు నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశంలో పాల్గొనాలని అధికారికంగా ఆహ్వానాలు పంపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం